ఎండిపోతున్న వరి పొలాలు

- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- సాగునీరందక పొట్ట దశలో బీటలు వారుతున్న పొలాలు
- పంటలు కాపాడుకునేందు భగీరథ ప్రయత్నం చేస్తున్న రైతన్నలు

రామన్నపేట : మండలంలోని పలు గ్రామాల్లో పచ్చని పొలాలు నీరులేక నెర్రెలు వారుతున్నాయి. ఎండల వేడి ఇప్పుడిప్పుడే ప్రారంభమైంది. తొలి ఎండల తాకిడికే భూగర్భ జలాలు అడుగంటడంతో బావులు, బోర్లు పోయడం లేదు. దీంతో సాగు నీరు అందక పచ్చని పొలాలు ఎండిపోతున్నాయి. చేతికొస్తుందనుకున్న పంట పొలాలు పశువుల పాలవుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రామన్నపేట మండలంలో యాసంగిసీజన్ ప్రారంభంలో బావులు, బోర్లలో నీరు సంవృద్ధి లభించడంతో రైతులు వరిసాగు వైపు మొగ్గు చూపారు. రామన్నపేట, వెల్లంకి, సిరిపురం, బోగారం, సర్నేనిగూడెం, జనంపల్లి తదితర గ్రామాల్లో వరిచేను పొట్ట దశకు వచ్చింది. ఈ సమయంలో వరి చేనుకు నీరు ఎక్కువగా అవసరం ఉంటుంది. కానీ, ఇప్పుడు బోర్లు తగ్గిపోస్తుండడం, కొన్ని పూర్తిగా ఎండిపోవడంతో నీరు సరిపడలేక ఆయా గ్రామాల్లోని సగానికిపైగా రైతుల వరిచేన్లు ఎండిపోయాయి.



రామన్నపేటలో ఎండిన పొలంలో మేత మేస్తున్న గేదెలు

భగీరథ ప్రయత్నం

ఎండిపోతున్న వరిచేలను కాపాడుకునేందుకు రైతులు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. ఒక్కో రైతు లక్షలు ఖర్చుచేసి బోర్లు వేయిస్తున్నారు. కొద్దిపాటి నీరు వచ్చిన ఖర్చుకు వెనుకాడకుండా పంప్‌సెట్లు కొనుగోలు చేసి బిగిస్తున్నారు. మొదటిబోరులో నీరు రాకుంటే మరో బోరు వేయిస్తున్నారు. వెల్లంకి గ్రామంలో ఓ రైతు ఎండిపోతున్న పంటను కాపాడుకునేందుకు పదిరోజుల వ్యవధిలోనే మూడు బోర్లు వేయించాడు. ఒక్క బోరు వేయించడానికి సరాసరి రూ. 60వేల వరకు ఖర్చు కాగా పంప్‌సెట్ కొనుగోలుకు మరో రూ. 50వేలు అవుతున్నా పంటను కాపాడు కోవడానికి రైతులు ఖర్చుకు వెనుకాడడం లేదు. అదే వెల్లంకి గ్రామానికి చెందిన నగేష్ పదిహేను ఎకరాలు కౌలుకు తీసుకుని వరిసాగు చేస్తున్నాడు. బోర్లు పోయడం తగ్గడంతో పొలం పారడం లేదు. చేను ఎండిపోయే ప్రమాదం ఉండడంతో మరోరైతుకు చెందిన బోరు నుంచి నీరు తీసుకు రావడానికి అరకిలోమీటర్ దూరం నుంచి పైప్‌లైన్ వేశాడు. పైప్, మోటారు, కేబుల్ వైరు కొనుగోలు చేయడానికి లక్ష రూపాయల పైనే ఖర్చు చేశాడు. ఇలా చాలామంది రైతులు పంటలను కాపాడుకునేందు అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నారు. ఎంత ప్రయత్నం చేసినా ఫలితం దక్కని రైతులు ఎండిన పంటపొలాలను పశువుల మేతకు వదిలి పెట్టి, పంట సాగుకు చేసిన అప్పులు ఎలా తీర్చాలని దీనంగా చూస్తున్నారు.



వెల్లంకిలో నీరులేక నెర్రెలువారిన పొలం

ఎకరన్నర పొలం ఎండిపోయింది



సిరిపురం గ్రామంలో మూడు ఎకరాల పొలంను కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాను. ఏడాదికి రూ 70వేలు కౌలు చెల్లించాలి. యాసంగిలో మూడు ఎకరాలలో వరినాటు వేశాను. సుమారు లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టా ఎకరన్నర పొలం పూర్తిగా ఎండిపోయింది. మిగిలిన సగం పొలాన్ని కాపాడేందుకు నానా ఇబ్బందులు పడుతున్నాను.

– పోచబోయిన ఆంజనేయులు, వెల్లంకి

కొత్త బోరు వేయించా..



గ్రామంలో ఎనిమిది ఎకరాల్లో వరిసాగు చేశాను. సొంత పొలం మూడు ఎకరాల్లో ఒక ఎకరం, కౌలుకు చేస్తున్న ఐదు ఎకరాల్లో ఒక ఎకరం పొలం ఎండిపోయింది. ఎండిపోతున్న వరిచేనును కాపాడుకునేందుకు నాలుగు రోజుల క్రితం బోరు వేయించాను. బోరు వేయించడానికి రూ. 45వేలు, మోటారు, పైపులకు రూ. 55వేలు ఖర్చు చేశాను.

– పబ్బు ధనుంజయ్, బోగారం

బోర్లు ఆగిపోస్తున్నాయి



బోగారం గ్రామంలో ఆరు ఎకరాలలో వరిపంటను సాగు చేశాను. భూగర్భజలాలు అడుగంటడంతో నాకున్న నాలుగు బోర్లు ఆగిపోస్తున్నాయి. ఇప్పటికే రెండు ఎకరాల పొలం పూర్తిగా ఎండిపోయింది. మిగిలిన పొలం కూడా అంతంత మాత్రంగానే పారుతుండడంతో మరో బోరు వేయించాను.

– గోగు హరిప్రసాద్, బోగారం

కనులపండువగా కల్యాణోత్సవం



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దంతూర్ గ్రామంలోని శ్రీ బస్వలింగేశ్వరస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పార్వతీపరమేశ్వరుల కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మన్నెం వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, మాజీ సర్పంచ్ దోటి కుమార్, మాజీ ఉపసర్పంచ్ బోదాసు శ్రీను, దేవాలయ వైస్ చైర్మన్ పల్లెర్ల పాండు, ప్రధానకార్యదర్శి గంగదారి మురళీకృష్ణ, సహాయకార్యదర్శి బోదాసు చిన్న ఈదయ్య, జూపల్లి లింగస్వామి, ఎర్ర కొండల్, మాకోలు శ్రీను, గోరుకంటి రవీందర్, మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మాజీ వైస్‌చైర్మన్ పాక వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు..

కల్యాణ వేడుకల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, మలిపెద్ది అంబరీష్‌రెడ్డి, పడమటి భూపాల్‌రెడ్డి, జంగారెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం



మాట్లాడుతున్న పశ్య పద్మ

యాదగిరిగుట్ట రూరల్: రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. మండలంలోని ధర్మారెడ్డిగూడెం గ్రామంలో నిర్వహించిన రైతు సంఘం జిల్లా మూడవ మహాసభలో పాల్గొని మాట్లాడారు. రైతులు పండించిన పంట లకు సరైన గిట్టుబాట లభించక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సబ్సిడీలపై విత్తనాలు, ఎరువులు ఇవ్వడం లేదని ఆరోపించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, దామోదర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, అంజయ్య, సత్యనారాయణ, జంగమ్మ, కళ్యాణ్ కృష్ణ, చెక్క వెంకటేష్, రాములు, ఇమ్రాన్, మహేందర్, పెంటయ్య, బంగారి, రాజు, భిక్షపతి, హేమలత, వెంకటేశంతదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు : టీయూడబ్ల్యూజే ఐజేయూ మండల నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా దబ్బెటి సోంబాబు గౌడ్, అధ్యక్షుడిగా ఆకవరం శ్రీనివాస్‌చారి, ప్రధాన కార్యదర్శిగా మాశెట్టి వెంకన్న, ఉపాధ్యక్షుడిగా గంట శ్రీనివాస్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా బుంగపట్ల యాకయ్య, కోశాధికారిగా గుండు ప్రసాద్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కాయితాల నర్సిరెడ్డి, ఎస్.ఎన్.చారి, ఎలిమినేటి జహంగీర్, చేపూరి అనిల్, షాకీర్, కాపర్తి సైమన్, వారాల నరేష్, నాగరాజు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయసాధనకు కృషిచేయాలి



భువనగిరిటౌన్: మాదిగ అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో శనివారం మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, మంద శంకర్, ఇటుకల దేవేందర్, ఎర్రగుంట ప్రభాకర్, బండారు రవివర్ధన్, పందుల భిక్షపతి, గజ్జెల్లి పవన్, కోళ్ల జహంగీర్, జాలిగాం రమేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం మాదిగ అమరుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల చంద్రస్వామి, మందుల లింగస్వామి, పందుల భిక్షపతి, గట్టు రాములు, వేముల నర్సింహ, శ్రీశైలం పాల్గొన్నారు.

రామన్నపేట : అమరవీరుల ఆశయసాధనకు కృషిచేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి శంకర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఈర్లపల్లి మల్లయ్య, నోముల చిరంజీవి, నల్ల స్వామి, కందాల దేవేందర్, వంగాల మారయ్య, నోముల శంకర్, మేడి స్వామి, మేడి ఆంజనేయులు, కక్కిరేణి రవి, నోముల క్రిష్ణ, నకిరేకంటి రవి జనపాల లక్ష్మన్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండల కేంద్రంలో మ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మాదిగ అమరుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కూరెళ్ల శ్రీరాములు, పట్టణ అధ్యక్షుడు గజ్జెల్లి వినోద్, నాయకులు వడ్డేపల్లి జగన్, సుంకిశాల యాదగిరి, వస్తుప్పల వినోద్, డప్పు సాయికుమార్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కూరెళ్ల శ్రీరాములు, పట్టణ అధ్యక్షుడు గజ్జెల్లి వినోద్, నాయకులు వడ్డేపల్లి జగన్, సుంకిశాల యాదగిరి, వస్తుప్పల వినోద్, డప్పు సాయికుమార్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం మాదిగ అమరుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామి, నాయకులు బోయ రామచంద్రం, శ్రావణ్, వెంకటేష్, కిష్టయ్య, నర్సింహ, శంకర్, లింగస్వామి, గణేష్, కృష్ణ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం మాదిగ అమరుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు మంద శంకర్‌మాదిగ, మండల అధ్యక్షుడు ఆకారపు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు గోపి నాగరాజు, అధికార ప్రతినిధి వదిగాళ్ల రాజు, సుంచు సిద్ధు, బూడిద సురేందర్, బూడిద నాగరాజు పాల్గొన్నారు.

మోత్కూరు : మండల కేంద్రంలోని పోతాయిగడ్డ అంబేద్కర్ చౌరస్తా వద్ద మాదిగ అమర వీరులకు శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొంపెల్లి భాస్కర్, బందెల శ్రీనివాస్, రాములు, లింగమంతులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెర్ల రామచందర్, బేడ బుడగ జంగాల జిల్లా అధ్యక్షుడు ఎదురుగట్ల యాదగిరి, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, ఎమ్ఎస్పీ మండల అధ్యక్షుడు కందుల అంజయ్య, పల్లెర్ల సహదేవ్, పోలేపాక శంకర్, టైలర్ మల్లేష్, గోల్ల గణేష్, పల్లెర్ల ఉపేందర్, బూడిద నరసింహ పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..



గుండాల : జిల్లా పరిషత్ పాఠశాలలో..



భువనగిరి : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు



రామన్నపేట : కక్కిరేణి ప్రాథమిక పాఠశాలలో..



రామన్నపేట : కృష్ణవేణి హైస్కూల్‌లో..



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



మోటకొండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..



చౌటుప్పల్ రూరల్: పంతంగి ప్రాథమిక పాఠశాలలో..



చౌటుప్పల్: తంగడపల్లి ప్రాథమిక పాఠశాలలో..



భూదాన్‌పోచంపల్లి : జూలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..



బీబీనగర్ : గూడూరులో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి



విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

బొమ్మలరామారం : విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి డీఈఓ సత్యనారయణ, ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ జెడ్పీ హైస్కూల్‌లో ఆర్డీవో కృష్ణా రెడ్డి, తిమ్మాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో డీఈఓ సత్యనారయణ శనివారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల పరిసరాలతో పాటు కిచెన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు నిర్మల జ్యోతి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పల్నాటి కృష్ణారెడ్డి ,పట్టాభి సీతారామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మధాహ్న భోజనాన్ని సీడీపీఓ స్వరాజ్యం శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా భోజన నాణ్యత ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందిచాలన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

భువనగిరి : విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రెసిడెన్సీ పాఠశాల ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన స్టూడెంట్ ఎక్స్‌లెన్స్ అవార్డు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థిని మాహిర ఫాతిమాకు అవార్డు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అవెస్‌చిస్తీ, పీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌కుమార్, పట్టణ కమిటీ అధ్యక్షుడు కూర వెంకటేష్, ఎండీ మజహార్, ఫక్కీర్ కొండల్‌రెడ్డి , నిర్వాహకులు బాలాజీ పాల్గొన్నారు.

కాల్వ పనుల పరిశీలన

మండలంలోని గచ్చుబావి వద్ద బస్వాపురం ప్రాజెక్టు కాల్వ పనులను శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గచ్చుబావి చెరువును నింపి అక్కడ నుంచి కేసారం, బాలంపల్లి, చందుపట్ల, వీరవెల్లి గ్రామాల చెరువులను నింపడానికి కృషి చేస్తామన్నారు. అంతకు ముందు ముత్తిరెడ్డిగూడెం గ్రామ రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, అవెస్‌చిస్తీ, కూర వెంకటేశ్, చిక్కుల వెంకటేశం, రాంపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ఈఓకు వినతి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని బర్కత్‌పుర యాదగిరి భవన్ నుంచి యాదిగిరి క్షేత్రానికి తీసుకువచ్చే అఖండ జ్యోతి ప్రతిమలకు నిమజ్జనం చేయకుండా భక్తుల సందర్శనార్థం కొండ కింద వైకుంఠద్వారం వద్ద భద్రపరచాలని కోరుతూ బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో శనివారం ఈఓ భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేశారుద్దీ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాధూరి అచ్చయ్య, మండల మాజీ అధ్యక్షులు గుంటిపల్లి సత్యం, దేవేందర్, సూదగాని శివ, బండకింది సాయి, కర్రె శ్యామ్, నంద ప్రవీణ్ తదితరులున్నారు.

వీడ్కోలు సమావేశం

భువనగిరి : పట్టణంలోని శ్రీ నవభారత్ డిగ్రీ, పీజీ కళాశాలలకు చెందిన విద్యార్థులు శనివారం పట్టణంలోని ఏఆర్ గార్డెన్‌లో ఉదయ్ ఉత్సవ్-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ విద్యార్థులు, సీనియర్ విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సుకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ సుభాస్‌రెడ్డి, డైరెక్టర్, ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొట్టిన కారు

- పలువురికి గాయాలు

చౌటుప్పల్ రూరల్: ఆటోను కారు ఢీకొట్టిన ఘటన శనివారం విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై చౌటుప్పల్ మండలం రెడ్డిబాయి గ్రామ స్టేజీ వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గట్టుమల్లారం గ్రామానికి చెందిన షేక్ జానీమియా ఆటోను నడుపుకుంటూ ఖమ్మం నుంచి చౌటుప్పల్‌కు ప్రయాణికులను తీసుకొచ్చాడు. తిరుగు ప్రయాణంలో భాగంగా చౌటుప్పల్‌లోని వలిగొండ క్రాస్ రోడ్డు వద్ద ముగ్గురు ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకుని వెళ్తుండగా.. రెడ్డిబాయి గ్రామ స్టేజీ వద్ద హైవేపై ఆటోను వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులతో పాటు జానీమియాకు గాయాలయ్యాయి. ఆటో ధ్వంసమైంది. జానీమియా ఫిర్యాదు మేరకు విజయవాడకు చెందిన కారు డ్రైవర్ రాంబాలాజీపై కేసు నమోదు చేసినట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

కాపర్ వైరు చోరీ చేస్తున్న దొంగల అరెస్ట్

చౌటుప్పల్ రూరల్: వ్యవసాయ బావుల వద్ద బోరు మోటార్లలోని కాపర్ వైరు చోరీ చేస్తున్న ఐదుగురు దొంగలను చౌటుప్పల్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. గత కొన్నిరోజులుగా మండలంలోని అంకిరెడ్డిగూడెం, నేలపట్ల, జైకేసారం, ఎస్.లింగోటం, లింగోజిగూడెం గ్రామాల పరిధిలోని వ్యవసాయ బావుల వద్ద బోరు మోటార్లలోని కాపర్ వైర్లు చోరీకి గురవుతున్నాయి. బాధిత రైతులు చౌటుప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి జైకేసారంలో ఓ రైతు వ్యవసాయ బావి వద్ద కూడా బోరు మోటారులోని కాపర్ వైరు చోరీకి గురైంది. ఈ నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి చౌటుప్పల్ పట్టణానికి చెందిన ఎండీ అఖిల్, చొక్కా భాను, ఎస్‌కే గౌస్, చౌటుప్పల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మల్లెబోయిన సాయి, ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా సీతారాంపురం గ్రామానికి చెందిన గూడపూరు దీపక్‌ను అరెస్ట్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సమాచారం.

సంక్షిప్త సమాచారం

పుస్తకాలు అందజేత

వలిగొండ : మండల కేంద్రంలోని గ్రంథాలయానికి సుంకిశాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయిటిపాముల సత్యనారాయణ, ఎండి అఫ్రోజ్, సాయిని యాదగిరి, పోలేపాక సత్యనారాయణ, స్వామి, శ్రీకాంత్, బల్గూరి నరేష్ రెడ్డి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి

రాజాపేట : రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఇన్‌చార్జ్ తహసీల్దార్ వెంకటేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రమేష్, మాజీ అధ్యక్షుడు కాయితి బాలరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మెండు భగవాన్ రెడ్డి, నర్సింగ రావు, యాదగిరి, లక్ష్మణ్, శేఖర్ రెడ్డి, వినోద్, శ్రీను నాయక్, నవీన్, రాజు, జెన్న సిద్దులు, భాస్కర్ పాల్గొన్నారు.

బెల్టు దుకాణాల్లో తనిఖీలు

రాజాపేట : మండలంలోని పాముకుంట గ్రామంలోని బెల్టు దుకాణాల్లో శనివారం ఎక్సైజ్ సీఐ దీపిక ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

బ్రిలియంట్ స్కూల్ వార్షికోత్సవం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో న్యాయవాది ఎంఎ రహీం, స్కూల్ కరస్పాండెంట్ పి. పూర్ణచందర్‌రాజు, ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి, మాజీ ఎంపీపీ పి. హేమలత, మాజీ ఎంపీటీసీ యాస కవిత, మాజీ ఎంపీటీసీ కాలె మల్లేశం పాల్గొన్నారు.

ప్రమాద బీమా పాలసీ బాండ్ల అందజేత

ఆత్మకూరు(ఎం): కౌండిన్య అసోషియోషన్ ఆఫ్ నార్త్ అమెరికా(కేఏఎన్ఏ) డైరెక్టర్ అతికం గిరి, కల్లు గీత కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షుడు గడ్డం దశరథ గౌడ్ సహకారంతో మండలంలోని 150మంది గీత కార్మికులకు శనివారం ప్రమాద బీమా పాలసీ బాండ్ల అందజేశారు. కుట్టు మిషన్ల కొనుగోలుకు కేఏఎన్ఏ డైరెక్టర్ అతికం గిరి తన తండ్రి అతికం పాండరీ జ్ఞాపకార్థం రూ. 1లక్ష చెక్కు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పంజాల నర్సయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని రాములు, నాతి గణేష్, గడ్డ దశరథ గౌడ్, పంజాల నర్సయ్య, మల్లేశం, జహంగీర్ గౌడ్, నాతి రాజు, బొడిగె వెంకన్న, నాతి బాలరాజు, లోడి శ్రీనువాస్, కృష్ణమూర్తి, బూడిద నాగరాజు, మల్లేశం గౌడ్, శేఖర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని నెమిలకాల్వకు చెందిన గాదె రామకృష్ణ ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని శనివారం స్వామి వివేకానంద లారీ ఓనర్స్ – డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించారు. అసోసియేషన్ తరపున రూ. 50 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు గాదె వెంకటేష్, మాజీ సర్పంచ్ వంగాల బిక్షపతి గౌడ్, వంగాల గోపి గౌడ్, గడ్డం వెంకటేష్ , సాయి, నిలుగొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

డీలక్స్ బస్సులు నిలపాలి

ఆలేరురూరల్ : ఆలేరు మండల కేంద్రంలో డీలక్స్ బస్సులు నిలపాలని ఆలేరు అఖిల పక్షం కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం డిమాండ్ చేశారు. శనివారం పట్టణ కేంద్రంలో అఖిల పక్షం కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎండీ సలీం, చెక్క వెంకటేష్, సముద్రాల సత్యం, అశోక్, గంప కృష్ణ, అడివయ్య, ఉప్పలయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నాణ్యతకు మారుపేరు భారతి సిమెంట్



సమావేశంలో పాల్గొన్న భారతి అల్ట్రాఫాస్ట్ సిమెంట్ సంస్థ అధికారులు, బిల్డర్లు

బీబీనగర్: నాణ్యతకు మారు పేరు భారతి సిమెంట్ అని.. సిమెంట్ వ్యాపారంలో తిరుగులేని సంస్థగా ఎదిగిన భారతి సిమెంట్ అల్ట్రాఫస్ట్ పేరుతో ఫాస్ట్ సెట్టింగ్ సిమెంట్‌ను విడుదల చేసినట్లు సంస్థ మేనేజర్ నాగేశ్వర్‌రావు, టెక్నికల్ మేనేజర్ సునిల్ తెలిపారు. శనివారం బీబీనగర్‌లో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిల్డర్స్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మార్కెట్‌లో ఇతర సిమెంట్‌తో పోలిస్తే భారతి అల్ట్రాఫస్ట్ సిమెంట్‌తో పటిష్ఠ నిర్మాణం సాధ్యపడుతుందని అన్నారు. జర్మనీ టెక్నాలజీ, రోబోటిక్ ల్యాబ్, టాంపరింగ్ ప్రూఫ్ బ్యాగ్‌తో సిమెంట్ కలిగి ఉంటుందన్నారు. వినియోగదారులు ఉచిత సాంకేతిక సహాయం అందజేస్తామన్నారు. సమావేశంలో సంస్థ ఇంజనీర్ సాగర్‌రెడ్డి, మార్కెటింగ్ అఫీసర్ రజినీకాంత్, డీలర్ శ్రీనివాస్, దీక్షిత్, సంజయ్ పాల్గొన్నారు.

సంగు రవీందర్‌కు నివాళి

భువనగిరిటౌన్ : పట్టణంలోని సుందరయ్య భవన్‌లో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సీపీఎం నాయకుడు సంగు రవీందర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, మాటూరు బాలరాజు, కల్లూరు మల్లేశం, గద్దె నరసింహ, పట్టణ కార్యదర్శి మాయ కష్ణ, రాజు, అంజయ్య, నరసింహ, రాంబాబు పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

రామన్నపేట :మండలంలోని నిదానపల్లి మల్లన్నగుట్టపై కొలువైఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ముగిశాయి. ఉదయం అగ్నిగుండాల మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. వేడుకల్లో ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయశాస్త్రి, శశిధర్‌శాస్త్రి, మాజీసర్పంచ్‌లు గుత్తా నర్సింహారెడ్డి, కొండ బుచ్చిబాబు, ఆలయ చైర్మన్ చల్ల భిక్షంయాదవ్, నాగభూషణం, మల్లయ్య, భాగ్యమ్మ, రాజు, నరేష్, నర్సింహ, స్వామియాదవ్ పాల్గొన్నారు.

ఎండిన పంటల పరిశీలన

చౌటుప్పల్ రూరల్: మండలంలోని సింగరాయ చెర్వు గ్రామంలో నీళ్లు లేక ఎండిపోయిన వరి పొలాలను శనివారం సీపీఎం నాయకలుఉ పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి , కొండె శ్రీశైలం, సప్పిడి రాఘవరెడ్డి, ఇట్టబోయిన శేఖర్, నాయకులు నీల అంజయ్య, రవి, కొండె రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలను ప్రోత్సహిస్తా

యాదగిరిగుట్ట: నూతన పరిశోధనలను ప్రోత్సహిస్తానని జై టెక్ ఇండియా సంస్థ అధినేత డాక్టర్ కస్తూరి శివప్రసాద్ అన్నారు. తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల ఢిల్లీలో జరిగిన నేషనల్ యూత్ ఫెస్టివల్ 2025లో పాల్గొన్న పాఠశాల పదవ తరగతి విద్యార్థులు లూనావత్ అఖిల్, బానోత్ తరుణలను అభినందించి జ్ఞాపికతో పాటు ఒక్కో విద్యార్థికి రూ.5వేలు అందజేశారు. నూతన పరిశోధనల ఆవిష్కరణల కోసం ప్రోత్సాహకంగా రూ.50వేలను గైడ్ కోట నవీన్‌కుమార్‌కు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, సంస్థ ప్రతినిధులు పుల్లయ్య, కుర్మయ్య, రవి పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కంచె దగ్ధం

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేట పరిధిలో ప్రమాదవశాత్తు పది ఎకరాల కంచె దగ్ధమైన సంఘటన శనివారం జరిగింది. వివరాల ప్రకారం.. రాయిగిరి–మోత్కూరు మెయిన్ రోడ్డు పక్కన నిర్మాణంలో ఉన్న కెమికల్ ల్యాబ్ అవరణ వద్ద చెత్తను తగులబెడుతుండగా నిప్పు రవ్వలు ఎగిసిపడి సమీపంలోని కంచెలో పడ్డాయి. కంచెలో ఎండిపోయిన గడ్డి ఉండడంతో మంటలు వ్యాపించాయి. దీంతో రోడ్డుపై దట్టమైన పొగ కమ్ముకోవడంతో రాక పోకలకు అంతరాయం ఏర్పడింది. ఎస్ఐ ఎస్. కృష్ణయ్య సంఘటన స్థలానికి చేరుకుని ఫైరింజన్ సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారు

సోఫాలు బహూకరణ



సోఫాలు, గడియారం అందజేస్తున్న గడ్డం జయప్రకాశ్

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురం గ్రామానికి చెందిన యునెస్కో డైరెక్టర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దివంగత గడ్డం లక్ష్మయ్య పంతులు జ్ఞాపకార్థం అతని కుమారుడు గడ్డం జయప్రకాశ్ శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు నాలుగు సెట్ల ఫైబర్ సోఫాలను అందజేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, దేవాలయాలు, యువజన సంఘాలకు గోడ గడియారాలను బహూకరించారు. కార్యక్రమంలో ఎస్ఐ భాస్కర్‌రెడ్డి, రామాంజనేయులు, పక్కీరు నర్సిరెడ్డి, కుక్క కుమార్, వెంకటేశ్, నక్క శ్రీనివాస్‌రెడ్డి, గుండ్ల మహేశ్, సృజన్ పాల్గొన్నారు.